కలిసికట్టుగా పనిచేద్దాం..

- అభివృద్ధి పనులపై అధికారులతో ఉప్పల్ ఎమ్మెల్యే సమీక్ష
- పనుల్లో జాప్యం లేకుండా చూడాలి
- అధికారులకు 'బండారి' ఆదేశం

అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఫిబ్రవరి 7 : అందరం కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు సేవలు అందిద్దామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కోట్లాడి నిధులు తీసుకువస్తానని తెలిపారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా అభివృద్ధిలో జాప్యం లేకుండా చూస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా నాకు మంచి మిత్రుడేనన్నారు. అధికారులు ఫోన్‌ను లిఫ్ట్ చేసి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే పనులు పూర్తిచేసేలా చూడాలని, కొత్త పనులకు ప్రణాళికలు రూపొందించి, మంజూరు చేయించుకోవాలన్నారు. వేసవి దృష్టిలో పెట్టుకొని, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలి

ప్రభుత్వ భూములు కాపాడాలని, కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దన్నారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. అనుమతులు, పార్కింగ్ సౌకర్యాలు లేకుండా హోటల్స్, షాపింగ్‌మాల్స్ పెట్టేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి వారికి జరిమానాలు వేయాలని ట్రాఫిక్ సీఐకి ఆదేశించారు.

పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

టెండర్లు పూర్తిచేసి, పనులు చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, పనులు చేసేవిధంగా చూడాలన్నారు. కాలుష్యానికి కారణమవుతున్న అనుమతులు లేని రెడిమిక్స్ ప్లాంట్లపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెరువుల అభివృద్ధిపై దృష్టిసారించాలని, మురుగునీటి ఇబ్బందులు తొలగించాలన్నారు. ఫాగింగ్ చేపట్టాలని , కుక్కల నియంత్రణ చేపట్టాలని, ఓయూ క్యాంప్ బస్తీవాసులకు తాగునీటి వసతులు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ పాఠశాలకు మౌలిక వసతుల కల్పనకు తన వంతు తోడ్పాటు అందిస్తానన్నారు.

సమస్యలపై చర్చించిన కార్పొరేటర్లు

చెరువుల్లో మురుగునీరు చేరుతుందని, పారిశుధ్య, నీటి సమస్యలపై రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి సమావేశంలో చర్చించారు. అదేవిధంగా హబ్సిగూడ కార్పొరేటర్ మాట్లాడుతూ కమర్షియల్ వ్యాపారాలు చేసే వారు రోడ్డుపైకి విస్తరించి, రోడ్డును ఆక్రమించడంపై దృష్టిసారించాలన్నారు. సమస్యలను తెలుసుకొని, అధికారులతో సమాధానాలు చెప్పించారు. మరోసారి సమావేశం ఏర్పాటు చేసేవరకు సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గీతాప్రవీణ్ ముదిరాజ్, శ్రీవాణి, చేతనహరీష్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసు, ఎమ్మార్వో వెంకటనరసింహారెడ్డి, ఈఈ నాగేందర్, వాటర్‌వర్క్స్ మేనేజర్ సంతోష్‌కుమార్, ట్రాఫిక్ సీఐ అశోక్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

చర్లపల్లి: మహిళలు ఉపాధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీలో ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధి శిక్షణ తరగతులలో భాగంగా డిజైనర్ బ్లౌజెస్ కోర్సు శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు సర్టిఫికెట్లను ఎంఎస్ఎంఈ హెడ్ సుమతి, అభయ ఫౌండేషన్ అధ్యక్షురాలు ధీరం ఉషాతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, మహేశ్‌గౌడ్, అభయ ఫౌండేషన్ ప్రతినిధులు శేషు, పద్మ, అపర్ణ, ఇందిరా, సుచిత్రరెడ్డి, తులసీ, అలివేణి, భాను, షకీలా, నాయకులు తాళ్ల వెంకటేశ్‌గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కోత

శామీర్‌పేట, ఫిబ్రవరి 7: మరమ్మతుల కారణంగా అలియాబాద్ 33/11 కేవీ లక్ష్మాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ నారాయణపూర్ ఫీడర్ పరిధిలో నారాయణపూర్ గ్రామం, వ్యవసాయ క్షేత్రాలకు గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

గ్రామ ప్రత్యేకాధికారికి వినతి

మేడ్చల్ రూరల్, ఫిబ్రవరి 7: మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో రైల్వే ట్రాక్ దాటడానికి ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేసిన అనంతరమే స్థానిక రైల్వే గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేలా చూడాలని కోరుతూ గ్రామ ప్రత్యేక అధికారి శైలజకు మాజీ ఎంపీపీ పద్మాజగన్‌రెడ్డి, నాయకులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రాజు, భగవాన్‌దాజ్ పాల్గొన్నారు.

కురుమనగర్‌లో రేషన్‌షాపును కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. - ఉప్పల్, ఫిబ్రవరి 7

ఎస్టీపీని పరిశీలించిన ఎమ్మెల్యే

నూతన ఎస్టీపీని వినియోగంలోకి తీసుకువచ్చి, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని ఎస్టీపీని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. మురుగునీటి శుద్ధి పనులు ప్రారంభిస్తే హెచ్ఎంటీనగర్ చెరువులోకి చేరిన కలుషిత నీరు శుద్ధి చేయవచ్చన్నారు. ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయిన ఎస్టీపీని సత్వరం ప్రారంభించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో జలమండలి జీఎం సుబ్రహ్మణ్యం, డీజీఎం నాగేశ్వర్‌రావు, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి:జడ్పీచైర్మన్

మండల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి7 : గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన ఘట్‌కేసర్ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి జడ్పీ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ, గ్రామాల రూపురేఖలను మార్చామన్నారు. పరిశుభ్రత వారోత్సవాలను ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఇండ్లను ప్రభుత్వ అధికారులు కూల్చడం అన్యాయమని, కట్టేటప్పుడు వదిలేసి, తర్వాత కూల్చడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. అంతకు ముందు సమావేశంలో ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన అధికారుల సభ్యులతో సమీక్షా జరిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జంగమ్మ, ఎంపీడీవో అరుణ,ఎంపీవో నందకిశోర్, ఎంపీటీసీలు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పేదల ఇండ్లను కూల్చడం అన్యాయం

పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో ఇండ్లు కోల్పోయిన ప్రాంతంలో బాధితులతో మాట్లాడుతున్న వీలేకర్లతో

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7: అప్పులు చేసి కష్టపడి కట్టుకున్న ఇండ్లను అధికారులు కూల్చివేయడం అన్యాయమని, తమకు ప్రభుత్వమే న్యాయం చేయాలని పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ఇండ్లు కోల్పోయిన బాధితులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 6న రెవెన్యూ అధికారులు అన్నోజిగూడలోని ప్రభుత్వ భూమి 3 బై 1లో పేదలు నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేశారు. ఇందుకు నిరసనగా బాధిత కుటుంబాలు తమవద్ద ఉన్న పత్రాలతో నిరసన వ్యక్తం చేశారు. ఇండ్లు కట్టుకొని 5 నుంచి 7 సంవత్సరాలు కావస్తున్నా, మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తున్నా, రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం లేకుండా కూల్చడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు కల్పించుకొని తమను ఆదుకోవాలని బాధిత కుటుంబాలు కోరారు.

తపన ఉంటే సాధ్యం కానిదేదీ లేదు

మేడ్చల్, ఫిబ్రవరి 7 : తపన ఉండాలి కానీ సాధించలేనిదంటే ఏదీ లేదని, ఇందుకు తన జీవితమే ఉదాహరణ అని ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ నిక్ వుజిసిక్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు బుధవారం విచ్చేశారు. ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం కళాశాల చైర్మన్ గోపాల్‌రెడ్డి, సీఈవో అభినవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ ఘనంగా నిక్ వుజిసిక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డీన్‌లు, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిక్ వుజిసిక్‌ను సన్మానిస్తున్న సీఎంఆర్ చైర్మన్ గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ వీఏ నారాయణ

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి 24వ డివిజన్ మారుతీనగర్ కాలనీలో సుమారు రూ.10 లక్షలతో నూతనంగా చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అనంతర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు శ్రీనివాస్, చంద్రశేఖర్, నాయకులు మనోరంజన్‌రెడ్డి, కాలనీవాసులుపాల్గొన్నారు.
- పీర్జాదిగూడ, ఫిబ్రవరి 7

కీసరగుట్ట ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఆర్యవైశ్యులతో పాటు నిరుపేదలకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం చైర్మన్, మాజీ ఎంపీటీసీ రమేశ్‌గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. - కీసర, ఫిబ్రవరి 7

ఉద్యమకారుడికి ఘన నివాళి

మల్కాజిగిరికి చెందిన ఉద్యమకారుడు వీరేశ్‌గౌడ్ గత నెల 30న అనారోగ్యంతో మరణించారు. అయితే బుధవారం దశదినకర్మ సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, ఎల్లేష్, నీలం సతీష్, జగ్ మహేశ్ గౌడ్, నర్సింగ్‌రావు, రమేశ్‌గౌడ్, మేకల నర్సింగ్‌రావు, అర్జున్, గౌస్ తదితరులు నివాళులర్పించారు. - నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 7

లెప్రసీ బాధితులు పౌష్టికాహారం తీసుకోవాలి

లెప్రసీ బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవిత కాలాన్ని పెంపొందించుకోవచ్చని రిలైబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యానంద్ తెలిపారు. బుధవారం లెప్రసీ వరల్డ్ డే సందర్భంగా మౌలాలి డివిజన్ సంజయ్‌గాంధీ నగర్‌లో 90మంది లెప్రసీ బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. - నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 7

కుష్ఠు నివారణపై బుధవారం భోగారంలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కుష్ఠుకు ప్రభుత్వ దవాఖానలో సరైన వైద్యం జరుగుతుందన్నారు. వ్యాధి నివారణ కోసం పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి శ్రీరామ, ఇందిర, ఆశవర్కర్లు వినోద, పుష్ప పాల్గొన్నారు. - కీసర, ఫిబ్రవరి 7

విద్యార్థికి అభినందనలు

ఇటీవల నగరంలోని శంషాబాద్ వైఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని అరోరా పీజీ కళాశాలలో ఎంసీఏ చదువుతున్న విద్యార్థి రాంకుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి మూడు బంగారు పతకాలు సాధించాడు. రాంకుమార్‌ను బుధవారం కళాశాలలో డైరెక్టర్ శ్రీకాంత్ జట్ల, అధ్యాపకులు అభినందించారు. - పీర్జాదిగూడ, ఫిబ్రవరి 7

దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 7: బెస్ట్ అవైలబుల్ స్కూళ్లల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 – 25 విద్యా సంవత్సరంలో 1వ తరగతి డే స్కాలర్, 5వ తరగతి రెసిడెన్షియల్‌కు చెందిన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు అర్హులని అన్నారు. ఈనెల 26 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని, వివరాలకు కార్యాలయంలోసంప్రదించాలన్నారు.

విద్యార్థి మృతి

ఘట్‌కేసర్,ఫిబ్రవరి7: చికిత్స పొందుతూ ఓ విద్యార్థి మృతి చెందిన ఘటన పోచారం పోలీస్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. జ్ఞానేశ్వర్ రెడ్డి అనే విద్యార్థి ఓ ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఈ చదువుతున్నాడు. మంగళవారం కళాశాల భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని చికిత్స నిమిత్తం ద వాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఘటపై పోలీసులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఉప్పల్, ఫిబ్రవరి 7: పెండింగ్‌లోని ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈమేరకు బుధవారం ఉప్పల్‌లో రాస్తారోకో చేపట్టి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్కారి మహేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అఖిల్‌సింగ్, కార్యవర్గ సభ్యులు కార్తీక్, సచిన్, గణేశ్, ఆదిత్య, అరవింద్, సతీష్ పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

జవహర్‌నగర్, ఫిబ్రవరి 7: వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సీతారాం కథనం ప్రకారం... కాప్రా మండలం జమ్మిగడ్డకు చెందిన రాంచంద్రారెడ్డి(57) ఈనెల 6న అతని స్నేహితుడిని కలుస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతడి ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సహకరిస్తే బాక్స్‌డ్రైన్ పనులు పూర్తి చేస్తా..

అధికారులతో ఎమ్మెల్యే 'మర్రి' సమీక్ష

కాలనీవాసులు నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పక్కన ఇంజినీరింగ్ అధికారులు

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 7 : బండచెరువు సమీపంలోని కాలనీవాసులు సహకరిస్తే బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను పూర్తి చేసేలా కృషి చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. కాలనీవాసుల అభ్యంతరాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీవాసులందరూ సహకరించి నా వద్దకు వస్తే పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, వర్కి ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సంక్షేమ భవనం కాదు.. సొసైటీ భవనం

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో ఉన్న కమ్యూనిటీహాల్ సంక్షేమ భవనం కాదని ప్రజలకు ఉపయోగపడే సామాజిక భవనమని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి అన్నారు. అన్నపూర్ణ సొసైటీ వారు ఇటీవల భవనం తమదేనని చెప్పడంతో కాలనీ మహిళలు, కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే మర్రి దగ్గరికి తీసుకువెళ్లారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సామాజిక భవనంగా ప్రజలు ఉపయోగించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మహిళలు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ బాధితులకు అండగా..

రైల్వే ట్రాక్ సమీపంలో నివసిస్తున్న పేదలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. వినాయకనగర్ డివిజన్ పరిధిలోని తారకరామనగర్, దినకర్‌నగర్, వినాయకనగర్ కాలనీలకు చెందిన వారు ఎన్నో ఏండ్లుగా రైల్వేట్రాక్ సమీపంలో ఇండ్లు నిర్మించుకుని నివసిస్తున్నారు. వారికి ఇటీవల రైల్వే అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే, హైదరాబాద్ సంచాలన్ భవన్ డీఆర్ఎం కార్యాలయంలో ఏడీఆర్ఎం గోపాల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 20 నుంచి 30 ఏండ్లకు పైగా ఉంటున్నారని, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పట్టా సర్టిఫికెట్లు ఉన్నాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఏడీఆర్ఎం గోపాల్ సమస్యను పరిష్కరించేందుకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ సైదిరెడ్డి, నాయకులు పరశురాంరెడ్డి, అంజయ్య, పరమేశ్, అనిల్ కిశోర్, రాముయాదవ్, సురేశ్ పాల్గొన్నారు.

సీపీకి ఎమ్మెల్యే వినతి

బీఆర్ఎస్ కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్లకు మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు ఫోన్లు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాచకొండ సీపీ సుధీర్‌బాబును బుధవారం ఎమ్మెల్యే మర్రి కలిసి వినతి పత్రం అందజేశారు. పోలీస్ పెట్రోలింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాల మానిటరింగ్, గంజాయి విక్రయాల ప్రదేశాలలో గస్తీ వంటి వ్యవస్థపై సమస్యలపై కట్టుదిట్ట ఏర్పాట్లు చేయాలని కోరారు. సీపీ సుధీర్‌బాబు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చోరీకి గురైన పుస్తెలతాడు పోలీసులు స్వాధీనం

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 7: చోరీకి గురైన బంగారు పుస్తెలతాడును స్వాధీన చేసుకున్నట్లు ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మిర్జాలగూడలో నివాసం ఉంటున్న మునగాల రాధిక గత మంగళవారం ఇంట్లో పూజ చేస్తుండగా గుర్తు తెలియని ఓ మహిళ ఇంట్లోకి చొరబడి మాటమాట చెప్పి తనతో తెచ్చుకున్న కారం పొడిని రాధిక మోహంపై చల్లి ఆమె మెడలోనుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడును ఎత్తుకెళ్లింది. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించగా వెంటనే దర్యాప్తు చేపట్టారు. సీసీ టీవీ పుటేజ్ ద్వారా మంగళవారం ఉదయం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో గస్తీ చేస్తుండగా కృష్ణ జిల్లాకు చెందిన చౌహాన్ పుల్లమ్మగా గుర్తించారు. నిందితురాలి నుంచి మూడు తులాల బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి7 : అత్యున్నత కార్మిక సంక్షేమ ప్రమాణాలతో అసంఘటిత రంగ కార్మికుల కోసం ఒక సమగ్ర చట్టం రూపొందించాలని నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్ పర్సన్ లిస్సీ జోసెఫ్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం సుదరయ్య విజ్ఞానకేంద్రలో అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిస్సీ జోపెఫ్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేసి, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు చేయడంతోపాటు, కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు రవి, శంకర్, కల్పన పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని బోడుప్పల్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం 21వ డివిజన్‌లో కార్పొరేటర్ బుక్యా సుమన్‌నాయక్‌తో కలిసి కాలనీల్లో ఆయన పర్యటించారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను కాలనీవాసులనుఅడిగి తెలుసుకున్నారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు తిరుపతిరెడ్డి, వెలుగొండయ్య, నరేందర్‌రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, వార్డు ఆఫీసర్ అఖిల్ పాల్గొన్నారు. - బోడుప్పల్, ఫిబ్రవరి 7

గ్రామాభివృద్ధికి సహకరించాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 7: పొన్నాల్ గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా నియమితులైన మండల వ్యవసాయ అధికారి రమేశ్ బుధవారం పంచాయతీని సందర్శించగా గ్రామ పాలకవర్గ సభ్యులు ఆయనను సన్మానించారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు ప్రభాకర్, శివశంకర్, రాజు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణగౌడ్, పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అంకిరెడ్డిపల్లిలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. 102 మందికి పరీక్షలు నిర్వహించారు. 22 మందిని ఆపరేషన్ల కోసం మెడిసిటీ దవాఖానకు పంపించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కవితశశికాంత్, డాక్టర్లు జాహ్నవి, సుచిత్ర, సంతోష్, హారతి పాల్గొన్నారు. - కీసర

ఈఎస్ఐలో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

ఉప్పల్, ఫిబ్రవరి 7 : నాచారం ఈఎస్ఐలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య డిమాండ్ చేశారు. యన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. మూడు నెలలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆర్ఎంఓ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని చెప్పారు. కార్మికులకు అన్యాయం చేసేలా వ్యవహరిస్తే ఉద్యమిస్తామన్నారు. అటెండెన్స్ లేకున్నా వేతనాలు విడుదల చేస్తున్నారన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పనులు, కాంట్రాక్టర్లు, అధికారుల వ్యవహారాలపై ప్రభుత్వం స్పందించి, విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **B.Bhagyalaxmi** is the owners of Plot No.208/C, land admeasuring 117.33 Sq. Yds., in survey no. 176, 177, 178, 179, 180, 181, 182(Part),183